

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు : ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ ఎం హరి నారా యణన్, ఎస్‌పి కె.ఆరిఫ్ హఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గ దర్శకాల మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా బుధవారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను ఇరువురు అధికారులు పరిశీలించారు. స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మాని టరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నెల్లూరు సిటీ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సేదు మాధవన్ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

విద్యార్థులకు సమాజంపై బాధ్యత ఉండాలి

విఎస్‌యు స్నాతకోత్సవంలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ - 29 మందికి గోల్డ్ మెడల్ ప్రదానం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :విద్యార్థులందరూ జీవితంలో నైతిక విలువలు పాటిస్తూ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం వెంకటాచలం మండలం, కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 8,9 స్నాతకోత్సవ వేడుకలు గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు రక్షణ మంత్రిత్వశాఖ సైంటిఫిక్ అడ్వయిజర్, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, ఉన్నతవిద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ ఇఎన్‌టి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఇ.సి. వినయ్‌కుమార్‌కు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ నుంచి గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ ప్రదానం చేశారు. అనంతరం గాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, రీసెర్చ్ స్కాలర్లకు డిగ్రీ పట్టాలు, గోల్డ్ మెడల్స్‌ను గవర్నర్ విద్యార్థులకు అందజేసి అభినందించారు. గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఒక లక్ష్యం నిర్దేశించుకుని దానిని నెరవేరేందుకు సంకల్పం, పట్టుదల కలిగుండాల న్నారు. పెద్ద కలలు కనడానికి సంకోచించ కూడదని, బయట ప్రపంచంలో మీ కోసం ఎదురుచూసే అపరిమితమైన అవకాశాలు, అపరిమిత సామర్థ్యాలను సద్వినియోగం చేసుకునే దిశగా ప్రయాణం సాగించాలన్నారు. మీరు సాధించిన డిగ్రీలు మీ వ్యక్తిగత యోగ్యతకు నిదర్శనమన్నారు. సమాజానికి సేవ చేయడానికి ఓ సోపానమన్నారు. కరుణ, సమగ్రత, గౌరవాన్ని నొక్కి చెప్పే సాంప్రదాయ విలువలను విద్యార్థులందరూ స్వీకరించాలని, మీరు ఈ విలువలకు కట్టుబడి ఉండటం మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవప్రదంగా ఉంటుందన్నారు. గత పదిహేనేళ్లుగా విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం సమాజానికి సేవ చేయడంలో విశేషమైన పురోగతిని సాధించిందని, విద్యార్థుల జీవితాల్లో సానుకూల పరివర్తనను తీసుకురావడానికి అవస రమైన నైపుణ్యాలతో శక్తివంతం చేయడం, వివిధ ఔట్రీచ్, కమ్యూనిటీ, విస్తరణ కార్యక్రమాల ద్వారా విశ్వవిద్యాలయం స్పష్టమైన ప్రభావాన్ని

గోల్డ్ మెడల్ అందజేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

చూపిందన్నారు. ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతిలో, విభిన్న రంగాలలో భాగస్వామ్యానికి అవకాశాలను అందించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధిని సులభతరం చేయడం ద్వారా విశ్వవిద్యాలయం సామాజిక పురోగతికి తన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు. 'సత్యం జ్ఞానమనంతం' అనే దాని నినాదాన్ని నిజం చేస్తూ విశ్వవిద్యాలయం తన సేవలు విస్తరిస్తుందని ప్రశంసించారు. డిజిటల్ విప్లవం విద్యతో సహా మన జీవితంలోని ప్రతి అంశాన్ని మార్చివేసిందన్నారు. ఈ డిజిటల్ యుగంలో పోటీతత్వం ఉండటానికి ఉన్నత విద్యాసంస్థలు తప్పనిసరిగా డిజిటల్ పరివర్తన సాంకేతికతలను, కృత్రిమ మేధస్సును స్వీకరించాలన్నారు. విద్యార్థులకు వారి భౌగోళిక స్థానంతో సంబంధం లేకుండా ఉన్నతమైన నాణ్యతతో కూడిన విద్యను అందిం చడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రా యపడ్డారు. నాణ్యమైన విద్యను పొందలేని మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఇది చాలా ముఖ్య మన్నారు. విద్యార్థులందరికీ సమాన విద్యావకాశాలను అందించడానికి ఆన్‌లైన్ బోధన, ఇ-లెర్నింగ్ సిస్టమ్‌ల వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల సాంకేతికతను ఉపయోగించడం చాలా అవసరమన్నారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్, కాలేజ్-టు-విలేజ్, ల్యాబ్ టు ల్యాండ్, సోషల్ అవేర్‌నెస్ కార్యక్రమాలతో సహా సామాజిక ఔట్రీచ్ ప్రోగ్రామ్‌లు విశ్వవిద్యాలయంలో ప్రతేడాది నిర్వహించడం అభినం దనీయమన్నారు. యూనివర్సిటీ-ఇండస్ట్రీ వర్క్‌షాప్‌ల ద్వారా విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించడంలో విక్రమ సింహపురి విశ్వవి ద్యాలయం చేస్తున్న కృషిని గవర్నర్ ప్రసంశించారు. విక్రమ సింహపురి విశ్వ విద్యాల యంలో అత్యాధునిక భవనాలు, ఆధునిక హాస్టళ్లు, ఆకట్టుకునే మెయిన్ గేట్ ఆర్చి, చక్కగా నిర్వహించబడుతున్న అంతర్గత రహదా రులతో సహా ఉన్నతస్థాయి మౌలిక సదుపాయాలు చాలా బాగున్నాయని, యూనివర్సిటీ అంకిత భావానికి ఇవి నిదర్శనమన్నారు. లైబ్రరీలోని వీధి దీపాలు, వాటర్ హీటర్లు కంప్యూటర్ల కోసం సౌరశక్తిని ఉపయోగించడం, స్మార్ట్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటు, ఆర్‌ఎఫ్‌ఐడి, ఐఎల్‌ఎంఎస్‌తో లైబ్రరీని డిజిటలైజేషన్ చేయడం వంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరుల కోసం సౌకర్యాలను నిర్మిం చడంలో, శక్తి పరిరక్షణ చర్యలను అమలు చేయడంలో విశ్వవిద్యాలయం కృషి, సాంకేతికత ప్రశంసనీయమన్నారు.

సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ఈనెల 24 నుంచి జిల్లాలోని 51 పరీక్షాకేంద్రాలలో ప్రారంభంకానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గట్టి చర్యలు చేపట్టాలని జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు పేర్కొన్నారు. నెల్లూరులోని కె ఏసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, కస్టోడియన్లకు బుధవారం సమావేశం నిర్వహించారు. పరీక్షల నేపథ్యంలో చోటుచేసుకున్న వివిధ మార్పులు గురించి ఆయన సమావేశంలో విపులంగా వివరించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్లు, ఫర్నిచర్ ,వంటి కనీస వసతులపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. గత మార్చి పరీక్షలు తర్వాత ఇంటర్మీడియట్ బోర్డు

మాట్లాడుతున్న జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఎ శ్రీనివాసులు

పరీక్షా విధానంలో చేపట్టిన మార్పులను గమనించి తదనుగుణంగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి కె.మధుబాబు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు దీనదయాళ్, వేణుగోపాల్, కొండయ్య పాల్గొన్నారు.

అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : 2024-2025 విద్యా సంవత్సరానికి డీకే బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండేళ్ల ఇంటర్మీడియట్ కోర్సులో అడ్మిషన్లు ప్రారంభించామని కళాశాల ప్రిన్సిపల్ ఇంటర్మీడి యట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలియజేశారు. ఆ కళాశాలకు బుధవారం ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వై.వెంకటయ్య పాల్గొన్నారు. మొదటి అడ్మిషన్ పొందిన విద్యార్థిని అభినందిస్తూ, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సదుపాయాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కళాశాలలో జనరల్ విభాగంలో-తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి గ్రూపులు, తెలుగు మీడియంలో హెచ్ ఈ సి గ్రూపు,ఒకేషనల్ విభాగంలో బి.ఆర్.ఎమ్, సి జి టి, సి ఎస్ టి, ఎంఎల్‌టి, ఎంపిహెచ్ డబ్ల్యు కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. దూర ప్రాంత విద్యార్థినుల సౌకర్యంకోసం కళాశాల అనుబంధ ప్రభుత్వ హాస్టళ్ల సదుపాయం ఉందని తెలిపారు. కళాశాలలో అడ్మిషన్ ఫీజులు ఇతర వివరాలకు 0861-2337889 నంబరును సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, మేట్రన్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అడ్మిషన్లను ప్రారంభిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న అధికారులు

భూసార పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని కోవూరు, పందలపాడు గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో భూసార పరిరక్షణ కోసం రైతులకు అవగాహన సదస్సును మండల వ్యవసాయాధికారి వి .రాము ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. రాము మాట్లాడుతూ రైతులందరూ ఖరీఫ్ సీజన్లో ముందు జాగ్రత్తగా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు, ప్రకతి వ్యవసాయ పద్ధతులు పాటించి భూసారాన్ని పెంపొందించాలన్నారు. పచ్చిరొట్ట విత్తనాలైన పిల్లిపేసర, జనుము , జీలుగ పైర్లను పూత దశలో భూమిలో కలియదున్నడం వలన,,భూమిలో కర్బన శాతం వద్ధి చెంది, స్థూల సూక్ష్మ పోషకాలు లభ్యమయ్యి , నెలలో తేమ శాతం అభివద్ధి చెంది,భూసారం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కోవూరు , పందలపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు కె .అభిషిక్త్, జి.రోజి పాల్గొన్నారు.

సీజ్ చేసిన ట్రాక్టర్లు

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని విఆర్ కోట శివారులోని మన్నేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు బుధవారం 3గంటల సమయంలో లింగసముద్రం పోలీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ.మల్లికార్జున రావుకు సమాచారం అందింది. దీంతో నాలుగు ఇసుక ట్రాక్టర్లను,నలుగురు డ్రైవర్లను ఎస్‌హెచ్‌ఒ తన సిబ్బంది సహా యంతో విఆర్ కోట గ్రామ సమీపంలోని రైస్ మిల్లు వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -నెల్లూరు : నగరంలోని సర్వజన ప్రభుత్వ ఆస్పత్రి వైద్యశాలలో చికిత్సల నిమిత్తం వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు దర్గా మిట్ట పోలీసులు తెలిపారు. సుమారు 40 ఏళ్ల వయస్సు గల వ్యక్తి గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం ఉదయం సుమారు 06.00 గంటల ప్రాంతంలో నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ రిసెప్షన్ వద్ద చనిపోయి ఉండడాన్ని గుర్తించామన్నారు. ఆ వ్యక్తి వివరాలు తెలిస్తే 9440700018, 9440796308 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

బధిరుల ఆశ్రమంలో ప్రవేశానికి
దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల కర స్పాండెంట్ ఎస్ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 23 ఏళ్ల లోపు వయసు కలిగి తెలివితేటలు లేని పిల్లలు పుట్టక నుంచి మాటలు రాని వారు సొంతగా పనులు చేసుకోలేని చిన్నారులకు ప్రత్యేక శిక్షణ విద్యాభ్యాసంతో పాటు మాటలు నేర్పించుట జరుగుతుందని ఆయన తెలిపారు. .ఈనెల22 నుండి జూన్ 15 లోపు దరఖాస్తులు చేసుకోవాలని వివరాలకు 9492119828 నెంబర్లకు సంప్రదించాలని సుబ్బారెడ్డి కోరారు.

'పాలపిట్ట' దీర్ఘ కావ్యం పరిచయ సభ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాఖ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం కవి రచయిత ముప్పవరపు కిషోర్ రచించిన పాలపిట్ట దీర్ఘకావ్యం పరిచయ సభా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ బుద్ధిష్ట గాండ్ల హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. పాలపిట్ట పుస్తక పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముఎ వరపు కిషోర్ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యంలో రాస్తున్నటువంటి కావ్యం ఎటువంటి వక్రీకరణ లేకుండా వాస్తవిక దృక్పథంతో రాయాలనే సంకల్పంతో ఎన్నో రాత్రులు నిద్ర మేలుకొని కావ్య రచన పూర్తి చేశానని, అందుకు ప్రతిఫలంగా సాహిత్య విమర్శకులు విశ్లేషకులు నుంచి మంచి ప్రశంసలు అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. . సభాధ్యక్షులు హరిప్రసాద్

పాలిపిట్ట కావ్యాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మాట్లాడుతూ కందుకూరు సాహిత్య, సాంస్కృతిక, చారిత్రక,రాజకీయ నేపథ్యాన్ని సవివరంగా ఈ కావ్యంలో రచయిత పొందుపరచడం జరిగినదని భవిష్యత్తు తరాల వారికి, విద్యార్థులకు ఈ ప్రాంత చరిత్ర తెలుసుకొనుటకు కరదీపికగా ఉపయోగపడుతుందన్నారు. ప్రముఖ అంబేద్కరిస్ట్ గేరా చిరంజీవి మాట్లాడుతూ పాలపిట్ట దీర్ఘకావ్యం మెదడుతో కాకుండా మనసుతో చదివితేనే అర్థం అవుతుందని సామాజిక కోణంలో పాలపిట్ట రచన సాగించిన రచయిత హదయ భాష మనకి అర్థం కావాలంటే మనం మనసుపెట్టి చదవాల్సిన అవసరముందన్నారు. కందుకూరు శాఖా గ్రంధాలయం పాలకురాలు పి నాగ రజని మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా నేటికీ కొనసాగుతున్నాయని విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో వేసవి విజ్ఞాన శిబిరమును నిర్వహిస్తున్నా మన్నారు. ముందుగా పుస్తకాన్ని ఆవిష్కరించి పాఠకులకు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ కమిటీ సభ్యులు చిల్లర సుబ్బారావు గారు సభా కార్యక్రమాన్ని పరిచయం చేయగా లైబ్రరీ కమిటీ సభ్యులైన ఎస్ కె ఖాదర్ భాష, పగడాల రోశయ్య, ఎస్ కె సలోవరు, విద్యార్థులు పాల్గొన్నారు.

'విఎస్‌యు' దేశంలో మొదటి స్థానంలో నిలవాలి

డాక్టర్ జి.సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిది

విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుందని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి. సతీష్ రెడ్డి అన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీకి నాక్ సంస్థ ఏ గ్రేడ్ ను ఇవ్వడం చాలా మంచి పరిణామం అన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ సమాజానికి మంచి పౌరులను అందిస్తుందన్నారు. ప్రముఖ కవి తిక్కన నెల్లూరు జిల్లాకు సంబంధించిన వారేనన్నారు. జిల్లాలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చదువుకు న్నారన్నారు. భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ జిల్లా వాసి అని గుర్తు చేశారు. ఈజిల్లాలోనే ఎంతోమంది ప్రముఖులు చదువు కున్నారన్నారు. భారతదేశంలో ఉన్న 1168 యూనివర్సిటీలలో 12.3 కోట్ల మంది విద్యార్థులు ఉన్నతస్థాయి చదువులు చదువుకుంటున్నారన్నారు. భారతదేశంలో 80శాతం మంది ఉన్నతశ్రేణి విద్యార్థులు ఇతర దేశాలకు వెళుతున్నారన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ పట్టాలు పొందిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.


మాట్లాడుతున్న జి సతీష్‌రెడ్డి

29మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం

విక్రమ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి జి.ఎం. సుందరవల్లి మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీలో స్నాతకోత్సవం సందర్భంగా 29 మందికి గోల్డ్ మెడల్స్ ను గవర్నర్ విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. స్నాతకోత్సవాల సందర్భంగా 275 మంది డిగ్రీ పట్టాలు, పరోక్షంగా 3వేల 301 మందికి విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. విక్రమ సింహపురి యూనివర్సిటీకి నాక్ సంస్థ ఏ గ్రేడ్ ఇవ్వటం వల్ల యూనివర్సిటీలో అనేక రకమైన ఇంజనీరింగ్ కోర్సులు ఏర్పాటు చేయడానికి అవకాశం వచ్చిందన్నారు. యూనివర్సిటీని అభివృద్ధి చేయడానికి సదుపాయాలు కల్పించుకోవడానికి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో యువతకు అవసరమైన మరిన్ని కోర్సులు ఏర్పాటుచేసి విద్యను అందించ డానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కలెక్టర్ ఎం.హరినారా యణన్, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్, నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి డి. ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గవర్నర్‌కు వీడ్కోలు

కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ స్నాతకోత్సవం లో పాల్గొని విజయవాడ వెళుతున్న రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు కలెక్టర్ ఎం. హరినారాయణన్, ఎస్‌పి ఆరిఫ్ హఫీస్ విసి సుందరవల్లి, రిజిస్ట్రార్ రామ చంద్రా రెడ్డి వీడ్కోలు పలికారు. మంగళవారం రాత్రి నెల్లూరు విచ్చేసిన గవర్నర్ బుధ వారం విక్రమ సింహపురి యూని వర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని నెల్లూరు నుంచి సాయంత్రం 6 గంటలకు సంఘమిత్ర ట్రైన్ లో బయలుదేరి విజయవాడ వెళ్లారు. జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్ మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, నుడా వైస్ చైర్మన్ టి. బాపిరెడ్డి, ఎక్సైజ్ శాఖ ఇ .ఎస్ కె.నాగమల్లేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

కౌంటింగ్ కౌంట్ డౌన్..!

అభ్యర్థుల్లో టెన్షన్..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :సార్వత్రిక ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కౌంట్ డౌన్ అయ్యే కొద్ది రాష్ట్ర వ్యా ప్తంగా ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల్లో టెన్షన్ పెరిగిపోతోంది. 2019 ఎన్నిక లతో పోలిస్తే ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం కాస్త పెరిగింది. పెరిగిన పోలింగ్ శాతం అధికార వైసీపీలో గుబులు పుట్టిస్తుండగా, అనూహ్యంగా పెరిగిన మహిళా ఓటింగ్ టీడీపీ (కూటమి)లో తీవ్ర అల జడి నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితులు ఎలా ఉన్నా, ప్రత్యేకించి సర్వేపల్లి నియోజక వర్గంలో పెరిగిన పోలింగ్ సరళి, మహిళా ఓటింగ్ అటు వైసీపీ, ఇటు టీడీపీ శ్రేణుల్లో గందరగోళం సృష్టిస్తోంది. సర్వేపల్లి నియోజకవర్గంలో పోలింగ్ శాతం అనూహ్యంగా పెరిగింది. 88.8 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు గంటల తరబడి క్యూలో ఉండి ఓట్లు వేశారు. కొన్ని పోలింగ్ కేం ద్రాలలో అర్ధరాత్రి వరకు, ఒకటి రెం డు కేంద్రాల్లో రెండో రోజు వరకూ కొనసాగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటర్లు కసితో ఓటు వేశారని కూ టమి నేతలు ధీమా వ్యక్తం చేస్తుండగా, ప్రభుత్వం అమ లు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధికి మద్దతుగా ఓ ట్లు వేశారని వైసిపి నేతలు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. ఓటర్లు ఎవరు పక్షాన తీర్పు ఇచ్చారో అనేది మరో రెండు వారాల్లో తేలనుంది. ఈ నేపథ్యంలో సర్వేపల్లి ని యోజకవర్గంలో విజయం వైసీపీ అభ్యర్థి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని వరిస్తుందా ? టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని వరిస్తుందా ? అన్న ఉత్కంఠ నెలకొంది. నియోజక వర్గంలో కాంగ్రె స్, బిఎస్పీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధాన పార్టీలు వైసిపి, టిడిపి అభ్యర్థులు మధ్య పోటీ నెలకొంది. ఎన్నికలు పూర్తయిన అనంతరం విశ్రాంతి తీసుకు ంటున్న అభ్యర్థులకు ఇప్పుడిప్పుడే టెన్షన్ మొదలైంది. వారి భవితవ్యమంతా స్ట్రాంగ్ రూంలోని ఈవి ఎంలలోనే నిక్షిప్తమై ఉండటంతో ఫలితాలు ఎలా ఉండ బోతున్నా యోననే టెన్షన్ అటు అభ్యర్థుల్లో, అనుచరుల్లో కనిపిస్తోంది. ఏదేమైనా అభ్యర్థుల్లో, అనుచరుల్లో నెలకొన్న టెన్షన్ తొలగాలంటే జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జెవివి నాయకులు

జెవివి ఆధ్వర్యాన సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి -నెల్లూరు

ఈ వేసవిలో పిల్లలకు ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపేందుకు, వినోదంతో పాటు విజ్ఞానం, సజనాత్మకత కోసం ప్రత్యేక జనవిజ్ఞానవేదిక వేసవి శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని మైపాడు గేట్ రామ్ నగర్ ప్రాంతంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు ఉచిత వేసవి వినోద శిబిరం ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక సభ్యులు విజయమ్మ ఇంటి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ. విజయ్ కుమార్, డాక్టర్ కే.శ్రీను నాయక్ ప్రజాకళాకారులు పార్వతీశం, సుబ్రహ్మణ్యం ఇంజనీరింగ్ విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆటపాటలతో అలరించాయి. ముందుగా కూల్ డ్రింక్స్ వల్ల జరిగే ప్రమాదం రామచంద్రా రెడ్డి ప్రజా వైద్య శాల డాక్టర్ నాయక్ డెమో ద్వార వివరించారు.

విజయం సాధించిన పోర్టు జ జట్టు ఇదే..!

పోర్టు జట్టు ఘన విజయం

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు మండలంలోని రామాయపట్నం దగ్గర చర్చి కాంపౌండ్ లో ఈనెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ లో రామాయపట్నం పోర్టు జట్టు ఘన విజయం సాధించినట్లు క్రికెట్ నిర్వాహకులు రామాయపట్నం పోర్టు జనరల్ మేనేజర్ శేష్ కుమార్ తెలిపారు. . మొత్తం 36 జట్లు పాల్గొనగా చివరికి మిగిలిన ఆర్కే క్రికెట్ జట్టుపై జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించి నట్లు నిర్వాహకులు తెలిపారు .న్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్న సాయికి బహుమతి చేశారు రమణయ్య బహుమతులు ప్రదానం చేశారు.

24న సుప్రీం కోర్టు జడ్జి రాక

నెల్లూరు : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిటి రవికుమార్ ఈనెల 24వ తేదీన సాయంత్రం 5.30 గంటలకు నగరానికి రానున్నారు. ప్రభుత్వ అతిథి గహంలో బస చేస్తారు. 25 వ తేదీ ఉదయం 8 గంటలకు నెల్లూరు నుంచి బయలుదేరి తిరు పతి వెళ్తారని జిల్లా ఉన్నతాధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పచ్చిరొట్ట ఎరువులు వాడకం వల్ల ప లు లాభాలు పొం దే అవకాశం వుంద ని మండల వ్యవసాయ శాఖ అధికా రి వి.వి శిరీష రాణి తెలిపారు. బుధవారం తోటపల్లి గూడూరు మండలం ఇస్కపాలెం, పేడూరు రైతు భరోసా కేం ద్రాల పరిధిలో రైతులకు సేంద్రియ వ్యవసాయం, భూసా ర పరీక్షలు, స మగ్ర పోషక యాజమాన్యం పై శిక్షణ, అవ గాహన సదస్సులు నిర్వహించారు. ఎం ఏఓ మాట్లా డుతూ వరిసాగులో రసాయన ఎరు వులు అధికంగా ఉపయోగించడం వల్ల దుష్పరిణామాలు సం భవిస్తా యని తెలిపారు. అయితే పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగించడం వల్ల నే ల సారవంతం అవుతుందని, తద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని శిరీష రాణి సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల వాడకం వల్ల కలిగే ప్రయో జనాల గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు సావిత్రి, హరిబాబు, గ్రామ వ్యవసాయ స హాయకులు ఎస్.డి షర్మిల, రైతులు పాల్గొన్నారు

విద్యార్థులు నైతిక విలువలు పాటించాలి

ప్రజాశక్తి-వెంకటాచలం

విద్యార్థులందరూ జీవితంలో నైతిక విలువలు పాటిస్తూ సమాజహితం కోసం కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 8, 9 స్నాతకోత్సవ వేడుకలు గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి అబ్దుల్ నజీర్ అధ్యక్షతను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రక్షణ మంత్రిత్వశాఖ సైంటిఫిక్ అడ్వయిజర్, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ ఈఎన్‌టి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఇ.సి. వినయ్‌కుమార్‌కు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ నుంచి గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ ప్రదానం చేశారు.తొలుత యూనివర్సిటీ ప్రగతి నివేదిక, కార్యాచరణ ప్రణాళిక నివేదికను వైస్‌ఛాన్సలర్ జి.ఎం.సుందరవల్లి క్లుప్తంగా వివరించారు. అనంతరం గాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, రీసెర్చ్ స్కాలర్లులకు డిగ్రీ పట్టాలు, గోల్డ్ మెడల్స్‌ను గవర్నర్ విద్యార్థులకు అందజేసి అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఒక

మాట్లాడుతున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

లక్ష్యం నిర్దేశించుకుని ఆ లక్ష్యం నెరవేరేందుకు సంకల్పం, పట్టుదల కలిగి ఉండాలన్నారు. పెద్ద కలలు కనడానికి సంకోచించకూడదని, బయట ప్రపంచంలో మీ కోసం ఎదురుచూసే అపరిమితమైన అవకాశాలు, అపరిమిత సామర్థ్యాలను సద్వినియోగం చేసుకునే దిశగా ప్రయాణం సాగించాలన్నారు. మీరు సాధించిన డిగ్రీలు మీ వ్యక్తిగత యోగ్యతకు నిదర్శనమని, సమాజానికి సేవ చేయడానికి ఒక సోపానమన్నారు. కరుణ, సమగ్రత, గౌరవాన్ని నొక్కి చెప్పే సాంప్రదాయ విలువలను విద్యార్థులందరూ స్వీకరించాలని, మీరు ఈ విలువలకు కట్టుబడి ఉండటం మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవప్రదంగా ఉంటుందన్నారు. గత పదిహేనేళ్లుగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సమాజానికి సేవ చేయడంలో విశేషమైన పురోగతిని సాధించిందని, విద్యార్థుల జీవితాల్లో సానుకూల పరివర్తనను తీసుకురావడానికి అవసరమైన నైపుణ్యాలతో శక్తివంతం చేయడం, వివిధ ఔట్రీచ్, కమ్యూనిటీ, విస్తరణ కార్యక్రమాల ద్వారా విశ్వవిద్యాలయం స్పష్టమైన ప్రభావాన్ని చూపిందన్నారు. ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతిలో, విభిన్న రంగాలలో భాగస్వామ్యానికి అవకాశాలను అందించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధిని సులభతరం చేయడం ద్వారా విశ్వవిద్యాలయం సామాజిక పురోగతికి తన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు. 'సత్యం జ్ఞానమనంతం' అనే దాని నినాదాన్ని నిజం చేస్తూ విశ్వవిద్యాలయం తన సేవలు విస్తరిస్తుందని గవర్నర్ ప్రశంసించారు.అత్యుత్తమ న్యాక్ ఎ గ్రేడును యూనివర్సిటీ పొందడం గర్వకారణమని, అధ్యాపకులను గవర్నర్ అభినందించారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎపి హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ నూతనంగా ఏకీభవంగా ఎంపిక చేసినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఈ సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఉదయగిరి తాలూకా అధ్యక్షుడిగా కలసపాటి వెంకటసుబ్బయ్య, సెక్రటరీగా షేక్.గాజుల నౌషద్ బాబు, ట్రెజరర్గా పిక్కిలి అసానయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆకుల శ్రీనివాసులు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శేఖర్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ బిబిజాన్, వైస్ ప్రెసిడెంట్గా షేక్ ఖాజా మొహిద్దీన్ ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన వారిని సన్మానం చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి ఆంజనేయులు

భూసార పరిక్షణపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

భూసార పరిక్షణపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గండిపాలెం, గుడినరవ అప్పసముద్రం రైతు భరోసా కేంద్రం పరిధిలో భూసార పరిక్షణపై ఆయన అవగాహన సదస్సులను నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28వ తేదీ వరకు ఉదయగిరి మండలంలో వివిధ రైతు భరోసా కేంద్రంలో ఈ అవగాహన సదస్సు ర్యాలీలు చేపడతామన్నారు. రైతులు రసాయన ఎరువులు నుండి పంట భూమిని సంరక్షించుకోవడం ప్రతి రైతు బాధ్యత దానికి గాను ప్రతిఒక్క రైతు తన పొలంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం నానో ఎరువుల వాడకం పచ్చి రొట్ట ఎరువుల సహజసిద్ధమైన ఎరువుల వాడకం జీవ సంబంధిత ఎరువుల వాడకం ఎంతో అవసరమన్నారు. దానివల్ల మన భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు మన ఆరోగ్యాన్ని పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించుకోగలమని అందులో భాగంగా భూసార పరిక్షణ కోసం రైతులకు పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు 50శాతం సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. రైతులు తమ పొలం పాస్ బుక్కు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన నాయకులను సంప్రదించి రిజిస్టర్ చేసుకుని పొందవచ్చన్నారు. సబ్సిడీ మినహాయించి రైతు చెల్లించవలసిన జనుములు, జీలుగలు 10 కేజీలు బ్యాగు రూ.440, పిల్లి పెసర 8 కేజీలు రూ.536 మాత్రమే అన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ

రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని చెర్లోఎడవల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులతో పిఎం ప్రణాం పథకం కింద సమగ్ర పోషక యాజమాన్యంతో పాటు భూసార పరిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి. దేవసేనమ్మ పంటల సాగులో రసాయన ఎరువులను విచ్చలవిడిగా వాడకుండా భూసార పరీక్షలను అనుసరించి వాడడంతో పాటు సేంద్రియ ఎరువులు జీవన ఎరువులైన పిఎస్‌బి అజో స్పైరిల్లం వాటిని తప్పనిసరిగా వాడటం వల్ల భూసారం పెంపొందించడంతో పాటు సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు. మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు మాట్లాడుతూ నేల, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి రైతు తప్పనిసరిగా పచ్చిరొట్ట పైర్లు అయినా జీలుగ, జనుము, పిల్లిపెసర, సాగు చేసుకుని పోతలలో దున్ని నాణ్యమైన ఉత్పత్తులు పొందాలన్నారు. కొత్తరకం ఎరువులు అయినా నానో యూరియా నానో డిఎపిలపై అవగాహన కలిగి వాడటం వల్ల యూరియా నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చున్నారు. కార్యక్రమంలో చెర్లోఎడవల్లి రైతులు, విఎఎ, బి.శ్రీహర్ష పాల్గొన్నారు.

25న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం 25న స్థానిక మండల ప్రజా పరిషత సమావేశపు మందిరంలో ఉదయం 11గంటలకు జరురుగనున్నట్లు ఎంపిడిఒ మనోహర రాజు తెలియజేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య, గ్రామీణ నీటిపారుదల, పారిశుధ్య, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వ్యవసాయ శాఖపై సమీక్ష జరుగుతుందన్నారు. మండలాధికారులు వారి శాఖలకు సంబంధించిన మీటింగ్ నోట్స్‌ను 24వ తేదీలోపు కార్యాలయంలో అందజేయాలన్నారు. సమావేశానికి మండల ప్రజాపరిషత్ సభ్యులు, మండల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

28న బహిరంగ వేలం

ప్రజాశక్తి విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వివిధ దుకాణాలు, విద్యుత్ దీపాలంకరణ ఆలయానికి రంగులు వేయడం సంబంధించి 28వ తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించబడుతుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి రామకృష్ణ తెలియజేశారు. ఈ వేలంపాటలలో పాల్గొనదల్చిన వారు ముందుగా ఆలయ అధికారులు నిర్ణయించిన ధారావత్తులను ముందుగా చెల్లించి వేలంపాటలలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ వేలం పాట 28వ తారీకు మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

ఎరువుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని వావిళ్ళ, గాజులదిన్నె రైతు భరోసా కేంద్రాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో సేంద్రీయ ఎరువులు నానో యూరియా నానో డిఎపిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఓ మోతాదులో ఎరువులు వాడటం వల్ల భూసారాన్ని కాపాడుకోవచ్చని వావిళ్ళ గ్రామ రైతులకు పచ్చి రొట్టి విత్తనాలు అందజేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో విఎఎలు శరత్ బాబు, పూజిత , గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షలు ఆపండి..

ప్రజాశక్తి-విడవలూరు

చాపల గుంటల్లోని మోటార్లు స్టార్టర్లు పైపులను ధ్వంసం చేసి రాత్రి వేళలో పరారైన దొంగల అరాచక రాజకీయ కక్ష సాధింపులు ఆపాలని బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకుడు సత్యం రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి ముసలి రెడ్డి గుంటలో సాగు చేసుకుంటున్న నాలుగు ఎకరాల చాపల గుంటకు ఏర్పాటుచేసిన మోటర్లు స్టాటరు పైపులను ధ్వంసం చేసి రాజకీయ కక్ష సాధిస్తున్నారని విడవలూరు పోలీస్ స్టేషన్ నందు వినతిపత్రం గానీ ఇవ్వడం జరిగిందని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారన్నారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ జరుగుకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామంలోని రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విఎస్‌యు యూనివర్శిటీ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుందని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కాకుటూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ స్నాత కోత్సవ కార్యక్రమంలో సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీకి నాక్ సంస్థ ఏ గ్రేడ్‌ను ఇవ్వడం చాలా మంచి పరిణామం అన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ సమాజానికి మంచి పౌరులను అందిస్తుందన్నారు. ప్రముఖ కవి తిక్కన జిల్లాకు సంబంధించిన వారేనన్నారు. జిల్లాలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చదువుకున్నారన్నారు. భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ జిల్లా వాసి అని గుర్తు చేశారు. ఈజిల్లాలోనే ఎంతోమంది ప్రముఖులు చదువుకున్నారన్నారు. భారతదేశంలో ఉన్న 1168 యూని వర్సిటీలలో 12.3 కోట్ల మంది విద్యార్థులు ఉన్నతస్థాయి చదువులు చదువుకుంటున్నారన్నారు. భారతదేశంలో 80శాతం మంది ఉన్నతశ్రేణి విద్యార్థులు ఇతర దేశాలకు వెళుతున్నారన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ పట్టాలు పొందిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలో విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం ఈ సందర్భంగా ఉపకులపతి జి.ఎం. సుందరవల్లి మాట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీలో స్నాతకోత్సవం సందర్భంగా 29 మందికి గోల్డ్ మెడల్స్‌ను గవర్నర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. అలాగే స్నాతకోత్సవాల సందర్భంగా 275 మంది డిగ్రీ పట్టాలు, పరోక్షంగా 3వేల 301 మందికి విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందిస్తున్నట్లు చెప్పారు. విక్రమ సింహపురి యూనివర్సిటీకి నాక్ సంస్థ ఏ గ్రేడ్ ఇవ్వడం వల్ల యూనివర్సిటీలో అనేక రకమైన ఇంజనీరింగ్ కోర్సులు ఏర్పాటు చేయడానికి అవకాశం వచ్చిందన్నారు. యూనివర్సిటీని అభివృద్ధి చేయడానికి సదుపాయాలు కల్పించుకోవడానికి అవకాశం వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో యువతకు అవసరమైన మరిన్ని కోర్సులు ఏర్పాటుచేసి విద్యను అందించ డానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్, జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్, నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దొంగలు పట్టివేత

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని ఇసుకపల్లి చవటవాగు సమీపంలో బుధవారం గొర్రెలు మేపుకుంటుండగా గుర్తుతెలియని దుండగులు ఆటోలో కొంతమంది అటుగా వచ్చి ఒక గొర్రెను దొంగిలించారు. గమనించిన గొర్రెల యజమాని సుబ్బారావు స్థానికుల సాయంతో వాళ్లను పట్టుకొని వరికుంటపాడు పోలీసులకు అప్పగించారు. వారిని విచారించగా జొన్నవాడలోని వడ్డేపాలెంకు చెందిన గోవింద్, మోహన్, గణేష్, దుర్గగా గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బైక్ ఢీకొని యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని దేపూర్ గ్రామానికి చెందిన రామచరణ్ అనే యువకుడు దేపూరు నుండి బండారుపల్లి వైపు వెళ్లే మార్గం మధ్యలో ట్రక్కు వాహనం బైకును ఢీకొట్టడంతో బైక్ మీద ఉన్న ఇద్దరు యువకులు కింద పడటంతో బలమైన దెబ్బలు తగిలాయి. వారిని 108 వాహనంలో ద్వారా ఆత్మకూరులో ప్రయివేట్ హాస్పిటల్‌కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించినట్లు గ్రామస్తులు తెలియజేశారు.

సర్వాయపాలెంలో అతిసార..?

ప్రజాశక్తి-కావలి

మండలంలోని సర్వాయపాలెం పంచాయతీ మాతినవారిపాలెంలో పలువురు గ్రామస్తులు అస్వస్థతకు గురయ్యారు. అతిసారగా అనుమానిస్తున్నారు. సర్పంచ్ యానాదయ్య కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి సమాచార మిచ్చారని, తక్షణం ఎం.ఎల్.ఎ. స్పందించారు. వెంటనే ఈ విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. ఆ శాఖ సిబ్బంది గ్రామానికి చేరుకొని నీటి నమూనాలను పరీక్షించారు. వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకొని నీరు కలుషితం కాలేదని నిర్ధారించారు. అయితే కలుషిత ఆహారం కారణంగా పలువురికి విరోచనాలు తదితర సమస్యలు ఏర్పడ్డాయని చెప్పారు. అస్వస్థతకు గురైన వారిని కావలి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఎంఎల్ఎ సతీమణి ఆదిలక్ష్మి హుటాహుటిన ఈ వైద్యశాలకు చేరుకొని రోగులను పరామర్శించారు. వీరికి మెరుగైన

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు

చికిత్స అందించాలని కోరారు. అవసరమైతే నెల్లూరుకు తరలించాల్సి వస్తే అందుకు వ్యయ ప్రయాసలు తమ భరించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీనిచ్చారు. కాగా గ్రామంలో ఉన్న రొయ్యల గుంటలలో చనిపోయిన రొయ్యలు తెచ్చుకుని తిన్నందున గ్రామస్థులకు విరోచనాలు అవుతున్నట్లు చెబుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించాలని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

డిజిటల్ విప్లవంతో సరికొత్త మార్పులు

ప్రజాశక్తి-వెంకటాచలం

డిజిటల్ విప్లవం విద్యతో సహా మన జీవితంలోని ప్రతి అంశాన్ని మార్చివేసిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఈ డిజిటల్ యుగంలో పోటీతత్వం ఉండటానికి ఉన్నత విద్యాసంస్థలు తప్పనిసరిగా డిజిటల్ పరివర్తన సాంకేతికతలను, కృత్రిమ మేధస్సును స్వీకరించాలన్నారు. విద్యార్థులకు వారి భౌగోళిక స్థానంతో సంబంధం లేకుండా ఉన్నతమైన నాణ్యతతో కూడిన విద్యను అందించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నాణ్యమైన విద్యను పొందలేని మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఇది చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులందరికీ సమాన విద్యావకాశాలను అందించడానికి ఆన్‌లైన్ బోధన, ఇ-లెర్నింగ్ సిస్టమ్‌ల వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల సాంకేతికతను ఉపయోగించడం చాలా అవసరమన్నారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్, కాలేజ్-టు-విలేజ్, ల్యాబ్ టు ల్యాండ్, సోషల్ అవేర్‌నెస్ కార్యక్రమాలతో సహా సామాజిక ఔట్రీచ్ ప్రోగ్రామ్‌లు విశ్వవిద్యాలయంలో ప్రతి ఏడాది నిర్వహించడం అభినందనీమన్నారు. యూనివర్సిటీ-ఇండస్ట్రీ వర్క్‌షాప్‌ల ద్వారా విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించడంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని గవర్నర్ ప్రశంసించారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-వెంకటాచలం

విక్రమ సింహపురి యూనివర్సిటీ 8, 9 స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు యూనివర్సిటీకి విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వైస్ ఛాన్సలర్ సుందరవల్లి, కలెక్టర్ హరినారాయణన్, ఎస్‌పి ఆరీఫ్ హాఫీజ్, జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి ఘన స్వాగతం పలికారు. పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించారు. అనంతరం యూనివర్సిటీ ప్రొఫెసర్లతో గ్రేస్ మీటింగ్‌లో గవర్నర్ గ్రూప్ ఫొటో దిగారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సాంబశివా రెడ్డి, నుడా వీసీ బాపిరెడ్డి, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-కావలి

30వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌కు వార్డు టిడిపి నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని 30వ వార్డులో సబ్ కోర్ట్ సమీపంలో ఉన్న కోటావారి వీధిలో నరేంద్ర భారతి స్కూల్ పక్కన రెండు ఖాళీ స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయని, వాటి యజమాని ఎవరో తెలియదని, ఆ స్థలంలో వీపరీతంగా పెరిగి ఉన్న చెట్లు వల్ల విష సర్పాలు (పాములు) తిరుగుతున్నాయని తెలిపారు. దానివల్ల చుట్టుపక్కల నివసిస్తున్న నివాసాలలో కూడా వస్తున్నాయని ప్రాణ భయంతో జీవిస్తున్నామని, తాము ఎన్నికల సమయంలో ప్రచారానికి తిరుగుతున్నప్పుడు అక్కడ స్థానిక ప్రజలు ముఖ్యంగా ఈ సమస్య తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఈ విషయాన్ని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి "కావ్య క్రిష్ణారెడ్డి" దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ కలిసి సమస్యను తెలిపాలన్నారు. ఆయన ఆదేశాను ప్రకారం బుధవారం మున్సిపల్ కమిషనర్‌ను కలవడం, ఆ స్థలాన్ని పరిశీలించి తగుచర్యలు తీసుకొని అక్కడ నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందులు, ప్రాణభయం నుంచి కాపాడాల్సిందిగా కమిషనర్ శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. స్పందించిన కమిషనర్ వెంటనే తగు శాఖల వారిని పిలిచి ఈ స్థలం ఎవరిదో కనుక్కొని వారికి తెలియపరచి శుభ్రపరచవలసిందిగా చెప్పమని చెప్పారన్నారు. లేనిపక్షంలో మన మున్సిపల్ వర్కర్స్‌తో క్లీనింగ్ చేపించి, సదరు బోర్డు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించినట్లు 30వ వార్డు ఇన్‌ఛార్జ్ గాధంశెట్టి వేణుగోపాల్ తెలిపారు. ఆయనవెంట వార్డు టిడిపి నాయకులు పెసల పవన్, రాజాసుబ్బారావు, శ్రీనివాసరావు, తదితరులున్నారు.

వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-ఉదయగిరి

బిసి కాలనీలో పోలీసుల కార్డన్ సర్చ్‌లో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి ధృవపత్రాలు లేని 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం స్థానిక పట్టణంలోని బిసి కాలనీలో ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి జిల్లా ఎస్‌పి ఆదేశాలు సిఐ గిరిబాబు సూచనలతో కార్డన్ సెర్చ్ కాలనీలోని ప్రతి ఇల్లు ప్రతి వీధి సోదాలు నిర్వహించి ఆధారాలు లేని ఆరు మోటర్ బైక్ లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన ధృవపత్రాలు అందజేసిన వారి వాహనాలు తిరిగి ఇస్తామన్నారు. నాలుగు రోజులుగా సోదాలు నిర్వహిస్తున్నామని, ఉడయగిరిలో రెండు రోజుల నుంచి సోదాలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల కోడ్ 4వ తేదీ వరకు ఉంటుందని ఎటువంటి అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మనబడి నాడు-నేడు పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు షేక్ మస్తాన్ వలీ, తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలైన కుర్రపల్లి, బోడబండ, జిసి పల్లి హరిజనవాడ, జిల్లా ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి పాఠశాలలలో జరుగుతున్న నాడు - నేడు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ తరగతి గదుల టైల్స్ పనులు, ఎలక్ట్రిఫికేషన్ వర్క్స్, తరగతి గదుల సీలింగ్ రూఫింగ్ పనులు, నూతన టాయిలెట్స్‌లకు తలుపులు, హ్యాండ్ వాష్ పాయింట్స్ మొదలగు చివరి దశలో ఉన్న పనులకు ప్రాధాన్యత ఇస్తూ ఈనెల చివరినాటికి పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.వెంకటేశ్వర్లు, షేక్ ఖాదర్‌బాషా, టి సుభాషిణి, మాలాద్రి పాల్గొన్నారు.

మెజారిటీ అంచనాలపై నేతల లెక్కల్లో వ్యత్యాసం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎన్నికల్లో తమ అభ్యర్థికి వచ్చే మెజారిటీ (ఓట్ల ప్లస్, మైనస్)లను అం చనా వేసే విషయంలో వైసీపీ నాయకులు కట్టిన లెక్కల్లో భారీ వ్యత్యా సం కనిపిస్తుండడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. వివరాల మేరకు... 13వ తేదీ సార్వత్రిక ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం రాష్ట్ర వ్యాప్తం గా నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థులకు వచ్చే మెజారిటీలను అంచనా వేయడంలో మునిగితేలుతున్నారు. ఈ మేరకు సర్వేపల్లి ని యోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, టిడిపి (కూ టమి) అభ్యర్థి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిల మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో మండలంలో వైసీపీకి చెందిన ఇద్దరు ముఖ్య నాయకులు తమ నాయకులు గోవర్ధన్ రెడ్డికి వచ్చే మెజారిటీలపై వేర్వేరుగా అంచనాలు సిద్ధం చేశారు. మండలంపై పట్టు, పూర్తి అవగాహన ఉన్న ఈ ఇద్దరు నాయకులు మెజారిటీలపై కట్టిన లె క్కలు దాదాపు ఒకేలా ఉంటాయని వైసీపీ కార్యకర్తలు భావించారు. అందుకు పూర్తి భిన్నంగా ఉండడంతో కార్యకర్తలు అయోమయం చెందుతున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి మెజారిటీ వచ్చే పం చాయతీల్లో కూడా ఈ ఇద్దరు నాయకులు అంచనాలు కూడా భిన్నంగా కనిపిస్తుండడం గమనార్హం. వీరిలో ఓ నాయకుడు ఇస్కపాలెం పంచాయతీలో టీడీపీకి 100 ఓట్లు ప్లస్ అని అంచనా వేస్తే, మరో నా యకుడు 80 ఓట్లు వైసీపీకి ప్లస్ వేశారు. ఇక పేడూరు పంచాయతీ వి షయానికి వస్తే ఓ నాయకుడు టీడీ పీకి 100 ఓట్ల వరకు మెజారిటీ వ స్తుందని అంచనా వేస్తే, మరో నేత 175 ఓ ట్లు వైసీపీకి మెజారిటీ చూపడం విశేషం. అంతేకాకుండా విలుకానిపల్లి పంచాయతీపై ఒకరేమో టీడీపీకి 100 ఓట్లు ప్లస్, మరొకరేమో వైసీపీ 125 ఓట్లు ప్లస్ అంటూ అంచనా వేశారు. అంటే ఈ మూడు పంచాయతీల్లో ఒకరేమో టీడీపీకి, మరొ కరేమో వైసీపీకి అను కూలంగా అంచనా వేయడం గమనార్హం. మరి కొన్ని పంచాయతీల్లో ఒకరు వైసీపీకి భారీ మెజారిటీ, మరొక రు తక్కువ ఓట్లు మెజారిటీలతో అంచనాలు వే యడం విస్తుగొలిపే అంశాలు. ఇంత కూ ఈ ఇద్దరు వైసీపీ నా యకులు త మ నాయకులు మంత్రి గోవర్ధన్ రెడ్డి కి వ చ్చే మెజారిటీలు, మైనస్ లను ఏ ప్రాతిపదికన అంచనా లు వేశా రు ? అనేవి అర్థం గానీ అంశాలే అ య్యాయి. ఒకే పార్టీకి చెందిన ఈ ఇ ద్దరు ముఖ్య నాయకులు వైసీ పీ అ భ్యర్థి, మంత్రి గోవర్ధన్ రెడ్డికి ఈ ఎన్ని కల్లో వచ్చే మెజారిటీలపై వేసిన అం చనాలు పూర్తి భిన్నంగా వుండ డంపై కార్యకర్తలు, అభిమానులు అయో మయానికి గురౌతున్నారు. ఈ నా యకులు మెజారిటీలపై వేసిన అం చనాలను బట్టి వీరికి మండలంపై సరైన అవగాహన లేక పోవడమా లే దా వీరిద్దరి మధ్య అంతర్గత విబేధా లు అయినా వుండివుండాలనే సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. ఏదే మైనా మంత్రి గోవర్ధన్ రెడ్డికి వచ్చే మెజారిటీలపై ఈ ఇద్దరు ముఖ్య నా యకులు వేసిన అంచనాల్లో భారీ తేడాలు ఉండడం మండలంలో హాట్ టాపిక్ అయింది.



విద్యుత్ కోతలతో విలవిల

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఎప్పుడు కరెంటు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. విద్యుత్ శాఖ సిబ్బందిని అడిగినా సమాధానం లేదని వినియోగదారులు వాపోతున్నారు. వేసవిలో ఉక్కపోతతో పిల్లలు, వృద్ధులు అల్లాడుతున్నారు. విద్యుత్ కోతలు గంటలు తరబడి ఉంటున్నా విద్యుత్ బిల్లులు తగ్గకపోవడంపై వినియోగదారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సర్ ఛార్జీలు ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలతో బిల్లులు పెంచిన ప్రభుత్వం కరెంటు సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టక పోవడంతో మండల ప్రజలు మండిపడుతున్నారు.

డాక్యుమెంట్ పోయినది

సత్యవతి, భర్త **రాఘవన్,** డోర్ నెం. 16/145, మధ్వపతివారివీధి, నెల్లూరు అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా చెముడుగుంట గ్రామములోని **సర్వే నెం.545 రు** లోని స్థలమునకు సంబంధించి మా తల్లిగారైన **యజ్ఞావఘుల వెంకటశేషమ్మ** గారి పేరున నెల్లూరు రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం **డాక్యుమెంటు నెం. 5789/1995 రు** గా రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ విక్రయ పత్రం ట్రంకు రోడ్డులోని జెరాక్స్ సెంటర్‌కు పోవునపుడు మార్గమధ్యములో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో తెలియజేయప్రార్థన.

సత్యవతి, భర్త **రాఘవన్**
సెల్: **92472 31022**